

## బ్రహ్మోత్సవాలకు హాజరు కండి

కడ్తాల్, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవ బ్రహ్మోత్సవాలు ఈ నెల 8 నుంచి 14వ తేదీ వరకు జరుగనున్నాయి. ఈ మేరకు మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌లను ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కలిసి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆంజనేయులు, మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్ నాయకులు మాధవులు, యాదగిరి పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చి.. రోడ్డు చదునుచేసి..

### శ్రమదానంలో పాల్గొన్న మూడో బెటాలియన్ సిబ్బంది



ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 : గ్రామీణ ప్రాంతాలను కలుపుతూ ఉన్న ప్రధాన రోడ్లను బాగుచేయటంలో నిర్లక్ష్యం చూపుతోందని, విజయవాడ జాతీయ రహదారి నుంచి నాగన్‌పల్లి వరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రోడ్డు పనులు పూర్తిచేసింది. నాగన్‌పల్లి నుంచి ఎన్ఎస్‌జీ, ఆక్టోపస్, మూడో బెటాలియన్ పరిసరాల నుంచి ఇబ్రహీంపట్నం వరకు ఉన్న రోడ్డును బాగుచేయటంలో ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో ఈ రోడ్డులో వెళ్లేందుకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించిన ఇబ్రహీంపట్నం మూడో బెటాలియన్ అధికారులు, సిబ్బంది మంగళవారం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొని రోడ్డుపై ఏర్పడిన గుంతలను మట్టితో పూడ్చారు. కార్యక్రమంలో బెటాలియన్ బీఎన్ కమాండెంట్ జమీల్‌పాషా, అడిషనల్ కమాండెంట్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమాండెంట్‌తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# యథేచ్ఛగా పార్కింగ్..

### ప్రధాన రహదారుల వెంట అక్రమ పార్కింగ్‌లు పట్టించుకోని ట్రాఫిక్ పోలీసులు

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 4 : ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేసినా ట్రాఫిక్ ఇబ్బందులు, అక్రమ పార్కింగ్‌ల సమస్యలు తప్పటంలేదని దుకాణదారులు, వ్యాపారస్తులు, ప్రయాణికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నంలో గతంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ లేక అక్రమ పార్కింగ్‌లతో తీవ్రంగా ఇబ్బందులెదుర్కొనేవారు. కానీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నంలో మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌ను ఏర్పాటు చేయించారు. కానీ, నేడు ట్రాఫిక్ పోలీసులున్నా లేనట్టుగానే కనిపిస్తోందని పలువురు ఆరోపిస్తున్నారు. ట్రాఫిక్ సమస్యతో పాటు అక్రమ పార్కింగ్‌ల సమస్యలను పూర్తిగా నిర్మూలించాల్సి ఉన్నప్పటికీ ట్రాఫిక్ అధికారులు ఉదయం గంటసేపు, సాయంత్రం గంటసేపు తూతూమంత్రంగా విధులు నిర్వర్తించి చేతులు దులుపుకొంటున్నారని, మార్కెట్ సమయంలో అక్రమ పార్కింగ్‌లతో సమస్య తీవ్రమవుతున్నదని వాపోతున్నారు. ఇబ్రహీంపట్నంలో ట్రాఫిక్ పోలీసులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించకుండా తమ విధులను సక్రమంగా నిర్వర్తించి అక్రమంగా పార్కింగ్‌లు చేసే వాహనదారులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.



సాగర్‌రహదారి అంబేద్కర్ చౌరస్తాలో దుకాణాల ఎదుట అక్రమంగా పార్కింగ్ చేసిన వాహనాలు

### అక్రమ పార్కింగ్‌పై జరిమానా విధిస్తున్నాం



ఇబ్రహీంపట్నం సాగర్‌రహదారితో పాటు తహసీల్దార్ కార్యాలయం రోడ్డు, మంచాల రోడ్డుతో పాటు ఇతర ప్రధాన రోడ్లలో అక్రమంగా పార్కింగ్‌లు చేయటంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠినంగా వ్యవహరిస్తున్నాం. ముఖ్యంగా రోడ్లపై అడ్డదిడ్డంగా వాహనాలు పార్కుచేసే వాహనాలకు ఎప్పటికప్పుడు ఫైన్ వేస్తున్నాం. అక్రమ పార్కింగ్‌లతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తాం.

**- గురునాయుడు, ట్రాఫిక్ సీఐ ఇబ్రహీంపట్నం**

## రేపు బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

మంచాల, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలోని దండేటికార్ ఫంక్షన్‌హాల్‌లో ఈనెల 6న ఉదయం 10గంటలకు బీఆర్ఎస్ పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చీరాల రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న బీఆర్ఎస్ బూత్‌స్థాయి కమిటీ నుంచి ఈ సమావేశానికి కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేశ్, మంచిరెడ్డి ప్రశాంత కుమార్‌రెడ్డి హాజరవుతున్నందున కార్యకర్తలు, ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధిలు, అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## సమస్యల పరిష్కారానికి కృషి

ఆదిబట్ల, ఫిబ్రవరి 4: గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆదిబట్ల మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణ అన్నారు. మంగళవారం ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలోని సాహెబ్‌గూడలో ఆయన పర్యటించి గ్రామంలోని సమస్యలు తెలుసుకున్నారు. గ్రామంలో ఏర్పడిన తాగునీటి సమస్యలు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కిచెన్ షెడ్ ఏర్పాటు, డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నదని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో కమిషనర్ స్పందించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. సమావేశంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌ఖాన్, యూత్ సభ్యుడు పి. రాముగౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నవీన్, దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ నర్సింహగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



సాహెబ్‌గూడలో పర్యటిస్తున్న ఆదిబట్ల కమిషనర్ బాలకృష్ణ తదితరులు

## భూదాన్ రైతులకు పట్టాలు ఇవ్వాలి

### మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహ

నందిగామ, ఫిబ్రవరి 4: మండల కేంద్రంలో భూదాన్ భూ బాధితులు ధర్నా చేపట్టారు. మంగళవారం ఈ ధర్నాకు షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1975 సంవత్సరంలో భూదాన్ కింద భూమి పొందిన రైతులకు ఇప్పటి వరకు అధికారులు రైతులకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి రైతులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్, వెంకటయ్య, నర్సయ్య, యాదయ్య, చంద్రయ్య, పోచయ్య, అంజయ్య, బీమయ్య, కృష్ణ, నర్సింహులు ఉన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సింహ

## సీఎం సహాయ నిధి చెక్కులు అందజేత



బాధితుడికి చెక్కు అందజేస్తున్న గోలీ శ్రీనివాస్‌రెడ్డి

మాడ్గుల, ఫిబ్రవరి4: సీఎం సహాయనిధి చెక్కులు పేదలకు వరం లాంటిదని రాష్ట్ర పుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అందుగుల గ్రామానికి చెందిన కొప్పుల లక్ష్మణ్‌కు మంజూరైన రూ. 31,500 సీఎంఆర్ఎఫ్ చెక్కులను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితుడికి మంగళవారం ఆయన అందజేశారు. అదే విధంగా నల్లచెరువు గ్రామానికి చెందిన కట్ట సువర్ణకు మంజూరైన రూ.29,500 సీఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలోని మాజీ ఏఎంసీ డైరెక్టర్లు నిరంజన్, సుభాశ్, అనిల్, వెంకటేశ్, వెంకట్‌రెడ్డి, జంగయ్య, అంజయ్య పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు

### ఎన్నికల నియమావళిపై రాజకీయ పార్టీలతో సమావేశం

యాచారం, ఫిబ్రవరి4: రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారం గ్రామ పంచాయతీ ఎన్నికలు, ఎన్నికల ప్రవర్తన, నియమావళి, అనుబంధ ఓటర్ల జాబితాకు సంబంధించి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో నరేందర్‌రెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించిన పలు అంశాలపై నాయకులతో అధికారులు చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అందరూ సిద్ధంగా ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు పక్కాగా నిర్వహించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. సమావేశంలో ఎంపీవో శ్రీలత, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

**ఎన్నికలకు అన్ని పార్టీల నేతలు సహకరించాలి**

కేశంపేట : స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని పార్టీల నేతలు పూర్తిస్థాయిలో సహకరించాలని కేశంపేట ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. కేశంపేట మండల పరిషత్ ఆవరణలో ఆయా శాఖల అధికారులతోపాటు అన్ని పార్టీల నేతలు పాల్గొన్న ఆల్ పార్టీ మీటింగ్‌లో ఎంపీడీవో పాల్గొని మాట్లాడారు. కేశంపేట మండలంలో మొత్తం 36639ఓట్లు ఉన్నాయని, అందులో పురుషులు 18,158, కాగా స్త్రీలు 18,480 ఇతరులు ఒక ఓటు ఉందన్నారు. ఆయా గ్రామాల్లోని నేతలు, యువకులు స్థానిక ఎన్నికలకు పూర్తిస్థాయిలో సహకరించాలని, గత ఓటరు జాబితాతో పోల్చితే అదనంగా చేరిన 333ఓట్లను వివరించడం జరిగిందన్నారు. సమావేశంలో ఎంఈవో చంద్రశేఖర్, ఎంపీవో కిష్టయ్య, ఆయా పార్టీల నేతలు వెంకట్‌రెడ్డి, రాధిక, రఘురాంగౌడ్, లింగం, ఆంజనేయులు పాల్గొన్నారు.



యాచారం: సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో నరేందర్‌రెడ్డి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఏసీపీ రాజు

## వ్యసనాలకు దూరంగా ఉండాలి

యాచారం, ఫిబ్రవరి 4 : విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు సూచించారు. హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పీఎస్ పరిధిలోని మేడిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజు మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే కష్టపడి చదువుకోవాలన్నారు. ముఖ్యంగా మొబైల్ ఫోన్లకు ఆకర్శితులు కావొద్దన్నారు. సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని ఆయన విద్యార్థులకు సూచించారు. చెడు వ్యసనాలకు అలవాటు పడొద్దన్నారు. ఉత్తమ పౌరులుగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే కృషి చేయాలన్నారు. బాలికలకు అండగా షీటీమ్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకున్నా 100కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఐ తేజంరెడ్డి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ ఆటో యూనియన్ కమిటీ ఎన్నిక



షాద్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 4: షాద్‌నగర్ పట్టణ ఆటో యూనియన్ కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా పవన్, ఉపాధ్యక్షులుగా సంతోష్, శ్రీశైలం, ధనరాజ్, ప్రధాన కార్యదర్శిగా చెన్నయ్య, కోశాధికారిగా సురేశ్, సహాయ కార్యదర్శులు సాయి, మహేశ్, సామ్రాట్, గౌరవ సలహాదారులుగా షేక్‌అయూబ్, శ్రీనివాస్, సభ్యులుగా ఎన్నుకున్నారు. కమిటీ సభ్యులను ఆటో డ్రైవర్లు సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు భాస్కర్, కిషన్, వీరేశ్, విఘ్నేష్, సంతోష్, లక్ష్మణ్, సికిందర్‌ఖాన్, జబ్బార్, రాజకుమార్, అశోక్, రవి, శ్రీను, పాషా పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

కేశంపేట, ఫిబ్రవరి 4: గ్రామాల ప్రగతికోసం అహర్నిశలు కృషి చేశామని, అప్పులు చేసి అభివృద్ధి పనులు చేస్తే నెలల తరబడి బిల్లులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు మండిపడ్డారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి యత్నిస్తారన్న అనుమానంతో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లను కేశంపేట పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ ఆవరణలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు మాట్లాడుతూ.. గ్రామాల ప్రగతికోసం అప్పులు చేసి అభివృద్ధి పనులు చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 13నెలలు గడుస్తున్నా పెండింగ్ బిల్లులను విడుదల చేయకపోవడం దుర్మార్గమైన చర్య అన్నారు. పెండింగ్ బిల్లులు విడుదల చేయకుండా ఏ విధంగా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతారని ప్రశ్నించారు. శాంతియుతంగా తమ గొంతును వినిపించే ప్రయత్నం చేస్తే పోలీసుల చేత అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మాజీ సర్పంచ్‌లు తమ సత్తా చాటి ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు గమనిస్తున్నారని, ఇలాగే కాలయాపన చేస్తే మరింత గడ్డు పరిస్థితులు ఎదుర్కొనే ప్రమాదం లేకపోలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. పోలీసుల అదుపులో ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి, ఆంజనేయులు, నవీన్‌కుమార్, తిరుమలరెడ్డి శ్రీనివాసులు ఉన్నారు.



కేశంపేట : పోలీసుల అదుపులో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లు

### మాజీ సర్పంచ్‌ల అరెస్టు

కొందుర్గు, ఫిబ్రవరి 4: అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతారన్న అనుమానంతో చౌదరిగూడ, కొందుర్గు మండలాల్లోని మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. వీరికి కొందుర్గు మాజీ జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, నేతలు శ్రీనివాస్‌రెడ్డి, బాలరాజు, విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్‌డీ హఫీజ్ సంఘీభావం తెలిపి మాట్లాడారు. బిల్లులు విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా బిల్లులు విడుదల చేయాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. అరెస్టయినవారిలో మాజీ సర్పంచ్‌లు శ్రీధర్‌రెడ్డి, బాలరాజ్, ప్రేమ్, శేఖర్, గోపాల్‌నాయక్, శేఖర్, రామచంద్రయ్య, బాబురావు, అరుణమ్మ, ప్రతాప్‌రెడ్డి, రాణి, శ్రీశైలం, ప్రేమ్‌కుమార్, రవి, మహబూబీఅక్రం, కిష్టమ్మ, మల్లేశ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్, రాములు, ప్రమోదర్‌రావు, శేఖర్, వెంకటేష్‌గుప్తా, గణేశ్, నరేష్‌గౌడ్, నర్సింహులు, పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు

షాబాద్, ఫిబ్రవరి 4: గ్రామాల్లోని సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏట్ల ఎర్రవల్లి గ్రామ సమీపంలో ఉన్న చిన్న వాగు(బ్రిడ్జి నిర్మాణం)పనులను గ్రామస్తులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గ్రామ ప్రజలకు ఇబ్బందిగా మారిన ఈసీ వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. గ్రామాల్లో దశలవారీగా సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోపాల్, నాయకులు మోహన్‌రెడ్డి, వేణుగోపాల్, రాజేందర్‌రెడ్డి, సర్దార్‌ఖాన్, వీరేందర్‌గుప్తా, శ్రీనివాస్, నరేందర్‌రెడ్డి, సాయి, గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్‌రెడ్డి

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మంచాల, ఫిబ్రవరి 4: మండల పరిధిలోని తిప్పాయిగూడ గ్రామంలో ఆశ్రయం హాండ్ ఆఫ్ హౌస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని పంచాయతీ కార్యదర్శి శివకుమార్, మాజీ సర్పంచ్ శివరాల పాండు ప్రారంభించారు. ఈ శిబిరంలో వైద్యులు చందన, నరేశ్ గ్రామంలో 250మందికి బీపీ, షుగర్, కంటి పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో జాన్‌సోబులా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు జాన్సన్, రుబికిరణ్, ఆశ్రయం ఫౌండేషన్ సభ్యులు భక్తసింగ్, మనోజ్, సంపత్, కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామాల వారీగా ఓటరు జాబితా

### మంచాలలో అఖిలపక్ష సమావేశం

మంచాల, ఫిబ్రవరి 4: మండల పరిషత్ కార్యాలయంలోని ఓటరు జాబితాపై మంగళవారం అఖిలపక్ష సమావేశం ఎంపీడీవో బాలశంకర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రెండవ విడుత ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు ఉంటే వాటిని సరి చేసుకోవాలని కోరారు. ఈ జాబితాను గ్రామాల వారీగా పంచాయతీ కార్యాలయాల వద్ద అందుబాటులో ఉంచామని, ఎలాంటి ఫిర్యాదులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమావేశంలో అఖిలపక్ష నాయకులు రాజు, భిక్షపతి, శివరాల పాండు, రాజుగౌడ్ పాల్గొన్నారు.






షాబాద్ మండలంలో జరిగిన సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## ఘనంగా ఆత్మీయ సమ్మేళనం

షాబాద్, ఫిబ్రవరి 4: మండలంలోని తాళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వపు విద్యార్థులు మంగళవారం ఓ రిసార్ట్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 38 ఏండ్ల తర్వాత ఒకచోట కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు పాఠాలు బోధించిన గురువులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రమోద్‌కుమార్‌గౌడ్, పాండు, బుచ్చిరెడ్డి, ముస్తాఫా, శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, సత్తయ్య, మల్లారెడ్డి, అనిత, మాధవి పాల్గొన్నారు.

**నందిగామ :** కొత్తూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1994 -1995 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు నందిగామ మండలం మేకగూడలోని శివారులోని ఓ ఫాంహౌస్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.



నందిగామ : ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

## మొక్కల సంరక్షణపై నిర్లక్ష్యం తగదు

మంచాల, ఫిబ్రవరి 4: మొక్కల సంరక్షణపై పంచాయతీ కార్యదర్శులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని మంచాల ఎంపీడీవో బాలశంకర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కాగజ్‌ఘట్, ఆగపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా నర్సరీల్లో పెంచుతున్న మొక్కలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ఉదయం, సాయంత్రం వేళల్లో తప్పనిసరిగా నీటిని అందించాలని అన్నారు. ప్రతి రోజూ పంచాయతీ కార్యదర్శి నర్సరీల్లోని పెంచుతున్న మొక్కల సంరక్షణపై దృష్టి పెట్టాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగమణి, ఫీల్డ్ అసిస్టెంట్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



కాగజ్‌ఘట్‌లో మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీవో బాలశంకర్

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

మొయినాబాద్, ఫిబ్రవరి 4 : హైదరాబాద్‌లో నిర్వహించే వెయ్యి గొంతులు.. లక్ష డప్పుల కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌ముదిరాజ్, చిన్నమంగళారం గ్రామ కమిటీ అధ్యక్షుడు నర్సింగ్‌రావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నమంగళారం గ్రామంలో వెయ్యి గొంతుకలు.. లక్ష డప్పుల కార్యక్రమానికి సంబంధించిన వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణమాదిగ రిజర్వేషన్ల సాధన కోసం పార్టీ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



## పరీక్ష ప్యాడ్స్ అందజేత



పరీక్ష ప్యాడ్స్ అందజేసిన మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్

చేవెళ్ల రూరల్, ఫిబ్రవరి 4 : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ప్రాథమిక బాలుర, బాలికల పాఠశాల, అయ్యప్పరెడ్డిగూడెం పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్, పెన్నులను శంకర్‌పల్లి మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సాత విజయలక్ష్మీప్రవీణ్‌కుమార్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గోవిందమ్మా గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ శ్వేతా పాండు రంగారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'నమస్తే' కథనానికి స్పందన

### విద్యుత్ స్తంభాలను సరి చేసిన అధికారులు

మొయినాబాద్, ఫిబ్రవరి 4 : ఈ నెల 1న నమస్తే తెలంగాణ దినపత్రికలో 'ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు' అనే కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ డీఈ రమేశ్‌చంద్ర వెంటనే స్పందించి వాటిని సరి చేయాలని మొయినాబాద్ ఏఈ హాముకు ఆదేశాలు జారీ చేయడంతో మంగళవారం తమ సిబ్బందితో కలిసి నేలకు ఒరిగిన విద్యుత్ స్తంభాలను సరి చేశారు. గత కొన్ని నెలలుగా విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా ఉన్నాయని, విద్యుత్ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు కాని ఎవరూ పట్టించుకోలేదని కథనం వచ్చిన నేపథ్యంలో విద్యుత్ అధికారులు స్పందించడం హర్షణీయమని కనకమామిడి, సురంగల్ గ్రామాలకు చెందిన ప్రజలు పేర్కొన్నారు.



స్తంభాలను సరి చేస్తున్న విద్యుత్ సిబ్బంది